
వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 249
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
జూలై 04, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


8లో..

## పోటెత్తిన భక్తులు

- తొమ్మిదో రోజుకు చేరిన శాకంబరి
- దీప్తా క్రమంలో అమ్మవారి దర్శనం



# మళ్లీ షురూ...

## పర్వతగిరిలో జోరుగా ఇసుక దందా



- ప్రభుత్వం సీరియస్ గా వ్యవహరించడంతో కొద్ది రోజులు బ్రేక్
- ట్రాక్టర్ యజమానుల సిండికేట్
- సరైన పత్రాలు లేకుండానే రవాణా
- దండిగా అధికారుల అండదండలు

పర్వతగిరిలో ఇసుక దందా మళ్లీ జోరందుకుంది. ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం సీరియస్ గా వ్యవహరించడంతో కొద్ది కాలం స్థబ్దుగా ఉన్న దందా కొత్త పుంతలు తొక్కుతోంది. అక్రమ సంపాదనే లక్ష్యంగా ట్రాక్టర్ యజమానులు పావులు కదుపుతున్నారు. వారంతా సిండికేట్‌గా మారి అక్రమంగా ఇసుక తోలుకుపోతున్న ఒక్కో ట్రాక్టర్ నుంచి రూ. 2 వేలు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులను మచ్చిక చేసుకొని తమ అక్రమార్జనకు అడ్డూ, అదుపూ లేకుండా వ్యూహ రచన చేస్తున్నారు. సరైన పత్రాలు లేకున్నప్పటికీ ఆకేరు వాగు నుంచి రోళ్లకల్, నారాయణపురం, చెరువు ముందు తండా, రావుర్ వరకు ఇసుక రవాణా నిర్వహిస్తూ జేబులు నింపుకుంటున్నారు. గతంలో అక్రమ ఇసుక రవాణాపై సీరియస్ గా వ్యవహరించిన పోలీసులు, రెవెన్యూ అధికారులు ఇప్పుడు మెతక వైఖరి అవలంబించడం వెనుక ఉన్న మర్మమేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమంగా ఇసుక రవాణతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడడంతోపాటు భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ భూములు బీళ్లుగా మారుతున్నాయన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మళ్లీ ప్రారంభమైన ఇసుక దందాపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

- వరంగల్ వాయిస్, పర్వతగిరి


2లో..

## ఓరుగల్లులో జగన్నాథ రథయాత్ర

మధ్యాహ్నం 3 గంటలకు పబ్లిక్ గార్డెన్స్ లో ప్రారంభం

వెల్లడించిన భూపావన హరినామ దాస్



2లో..

## పతకాలతో సత్తా చాటాలి

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ పిలుపు
- ముగిసిన భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్


8లో..

## ముంపు నుంచి కాపాడండి..

- నాలాలు, డ్రైనేజీల కబ్జాలపై చర్యలు తీసుకోండి
- పునరుద్ధరణ పనులు త్వరగా చేపట్టండి..
- భద్రకాళి చెరువు విస్తీర్ణం తగ్గింపుతో పొంచి ఉన్న ప్రమాదం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కు వినతి

# మళ్లీ షురూ..



- పర్వతగిరిలో జోరుగా ఇసుక దందా
- ప్రభుత్వం సీరియస్ గా వ్యవహరించడంతో కొద్ది రోజులు బ్రేక్
- ట్రాక్టర్ యజమానుల సిండికేట్
- సరైన పత్రాలు లేకుండానే రవాణా
- దండిగా అధికారుల అండదండలు

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పర్వతగిరి మండలంలో ఇసుక దందా మళ్లీ జడలు విప్పుతోంది. గతంలోకంటే రెచ్చిపోయి దందా కొనసాగిస్తున్నారు. దోచుకున్నోడికి దోచుకున్నంత అన్న మాదిరిగా ఎవరికివారు ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణాకు శ్రీకారం చుట్టారు. ట్రాక్టర్ యజమానులంతా సిండికేట్ గా మారి ఒక్కో ట్రాక్టర్ నుంచి రూ. 2 వేలు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సరైన పత్రాలు లేకుండా ఆకేరు వాగు నుంచి రోళ్లకల్, నారాయణపురం, చెరువు ముందు తండా, రావుర్ వరకు ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది.

## ప్రభుత్వ అధికారుల సపోర్ట్

ఇసుక అక్రమ రవాణాకు అధికారుల నుంచి సహాయ సహకారాలు దండిగానే ఉన్నాయని వినికిడి. నలుగురు మండల స్థాయి అధికారులు ఇసుక దందాలో పాలుపంచుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. ట్రాక్టర్ యజమానుల నుంచి నెలవారీ వసూళ్లకు పాల్పడుతూ ఇసుక అక్రమ రవాణాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా జరుగుతున్న ఇసుక రవాణాను అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రచారం జరుగుతోంది.



## లబ్ధిదారులపై భారం

ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వం 24 క్యూబిక్ మీటర్ల ఇసుకను అందిస్తోంది. అయితేమ ట్రాక్టర్ యజమానుకులు సిండికేట్ గా మారి ఇష్టారాస్యంగా వ్యవహరించడంతో లబ్ధిదారులు ఇసుక కోసం అధిక ధరలు చెల్లించాల్సి వస్తోంది. కొన్ని గ్రామాల్లో ఒక్కో ట్రిప్పు ఇసుకకు రూ. 5,000 నుంచి రూ.5,500 వరకు విక్రయిస్తున్నారు.

## చర్యలు తీసుకోవాలి..

ఇసుక అక్రమ దందాను అరికట్టేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు కిలోమీటరుకు ఇంతా అంటూ రవాణా ఛార్జీని నిర్ణయించాలని కోరుతున్నారు. అక్రమంగా డంప్ చేసిన ఇసుకను స్వాధీనం చేసుకుని నామమాత్రపు రుసుముతో ఇందిరమ్మ లబ్ధిదారులకు అందించాలని అధికారులను కోరుతున్నారు. అక్రమ ఇసుక దందాను నిలిపివేయడంతోపాటు ఇందిరమ్మ లబ్ధిదారులకు సరసమైన ధరకు ఇసుక లభించేలా అధికారులు చొరవ తీసుకోవాలంటున్నారు. ఈ సమస్య పరిష్కారంలో స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# ఓరుగల్లులో జగన్నాథ రథయాత్ర

- మధ్యాహ్నం 3 గంటలకు పబ్లిక్ గార్డెన్స్ లో ప్రారంభం
- వెల్లడించిన భూపావన హరినామ దాస్

**వరంగల్ వాయిస్, ములుగురోడ్డు :** ఒరిస్సాలోని పూరీలో ప్రతీ ఏటా ఆషాడ మాసంలో నిర్వహించనున్న శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మాదిరిగానే ఓరుగల్లులోకూడా జగన్నాథ రథయాత్ర నిర్వహించనున్నట్లు భూపావన హరినామ దాస్ వెల్లడించారు. బలరాముడు, సుభద్రతో కలిసి జగన్నాథ స్వామి నగర ప్రజలకు దర్శనమియ్యనున్నట్లు తెలిపారు. ములుగు రోడ్డులోని ఇస్కాన్ మందిరంలో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగన్నాథ రథయాత్ర వివరాలను వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ సమీపంలో జగన్నాథ మహా హారతితో రథయాత్రకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. మూడు గంటలకు పబ్లిక్ గార్డెన్ నుంచి రథయాత్రం ప్రారంభమవుతుందన్నారు. హరినామ కీర్తనలతో 10 కిలో మీటర్ల పొడవున రథయాత్ర సాగనుందన్నారు. వేంకటేశ్వర గార్డెన్స్ లో జగన్నాథుడికి నూతన వస్త్రాలు అలంకరించి ప్రజలకు దర్శన భాగ్యం కల్పించనున్నట్లు తెలిపారు. వేంకటేశ్వర గార్డెన్స్ లో 6.30 గంటలనుంచి కీర్తనలు, అతిథి ప్రసంగాలు, మహా హారతి నిర్వహించనున్నారు. రథయాత్ర సందర్భంగా పది వేల మందికి ప్రసాదం ప్యాకెట్లు, మరో పది వేల మందికి పులిహోర, 2,500మందికి అన్నదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో కరుణమయ కృష్ణమూర్తి దాస్, ధర్మేంద్ర దామోదర్ దాస్, విజయ్ కుమార్, శ్రవణ్, రమేష్, మురళీకృష్ణ, శ్యామ్, లక్ష్మణ్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.



# బీరన్న బోనాలకు ఏర్పాట్లు పూర్తి

- దేవస్థానం కమిటీ చైర్మన్ మరుపల్ల రవి

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** తొలి ఏకాదశి మహా పర్వదినాన్ని పురస్కరించుకొని కురుమల ఆరాధ్య దైవమైన ఉర్సు శ్రీ బీరన్న స్వామి బోనాల జాతరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం కమిటీ చైర్మన్ మరుపల్ల రవి తెలిపారు. శుక్రవారం శ్రీ బీరన్న స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6 వ తేదీ ఆదివారం ఉదయం ఉర్సు ప్రాంతంలోని సుమారు 150 కురుమ కులస్తుల కుటుంబాలు బోనాలతో తరలివచ్చి స్వామివారికి నైవేద్యం అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమలే కాకుండా ఇతర కులస్తులు కూడా అధిక సంఖ్యలో తరలివచ్చి బీరన్న స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారని వెల్లడించారు. అదే విధంగా స్వామి వారి నైవేధ్యాన్ని కూడా భక్తులందరికీ అందించనున్నమన్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గం మల్లేశం, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్, కార్పొరేటర్లు, ఇతర పార్టీల నాయకులను ఆహ్వానించినట్లు తెలిపారు. బల్దియా ఆధ్వర్యంలో విద్యుత్ అలంకరణ, తాగు నీటి వసతి, పారిశుధ్య పనులు చేపట్టనున్నట్లు వివరించారు. పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేయాలని ఏసీపీ శుభం ఆకాశ్ ను కోరామన్నారు. అదే విధంగా ఇన్ స్పెక్టర్ రమేష్, ఎస్సై శ్రీకాంత్ ను కూడా ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర కోటేశ్వర్, ధర్మకర్తలు మిరియాల కుమారస్వామి, మండల ప్రమీల, గౌడ కోటేశ్వర్, మరుపల్ల గౌతమ్, కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి గౌడ శ్రీను, కోశాధికారి మరుపల్ల ఈశ్వర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# పతకాలతో సత్తా చాటాలి

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ పిలుపు
- ముగిసిన భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్



**వరంగల్ వాయిస్, క్రైం:** జోనల్ డ్యూటీ మీట్ లో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు జాతీయ స్థాయిలో సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. గత మూడు రోజులుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహిస్తున్న భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ శుక్రవారం ఘనంగా ముగిసింది. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ డ్యూటీ మీట్ లో జోనల్ పరిధిలోని వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు వివిధ విభాగాల్లో పోటీపడ్డారు. కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ వంటి విభాగాల్లో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పతకాలు అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగం 15 స్వర్ణ పతకాలతో సహా మొత్తం 31 పతకాలను సాధించి అగ్రస్థానంలో నిలిచింది. అలాగే, భద్రాద్రి కొత్తగూడెం 19, మహబూబాబాద్ జిల్లా 17, ఖమ్మం 5 పతకాలను సాధించాయి. ఈ పోటీల్లో రాణించిన పోలీస్ అధికారులు త్వరలో వరంగల్ కమిషనరేట్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో పాల్గొంటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ఇలాంటి డ్యూటీ మీట్ ల ద్వారా వృత్తి నైపుణ్యాన్ని సాధించవచ్చని, కఠోర సాధన చేస్తే కేవలం వృత్తి నైపుణ్యంతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బోనాల కిషన్, వరంగల్ ఏఎస్పీ శుభంతో పాటు ఏసీపీలు, ఆర్ఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి న్యాయం

**వరంగల్ వాయిస్, పరకాల :** ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి పూర్తి న్యాయం జరుగుతుందని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు చలో ఎల్బీ స్టేడియం, హైదరాబాద్లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గారి బహిరంగ సభకు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా పారదర్శకంగా పాలన కొనసాగుతోందని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ స్థాయి అధ్యక్షులతో సమావేశాలు ఏర్పాటు చేసి, కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి సంక్షేమ పథకాలను తీసుకెళ్లే విధంగా కృషి చేస్తున్నారని కొయ్యడ శ్రీనివాస్ పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ కార్యకర్తలకు తప్పకుండా అవకాశాలు కల్పించాలని ఈ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ సభ ద్వారా ప్రతి



కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే సంక్షేమ పథకాలు గ్రామ స్థాయి వరకు, బూత్ స్థాయి వరకు ప్రజలకు చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుంకుమేశ్వర టెంపుల్ చైర్మన్ సుమన్వ కమిటీ సభ్యులు ఒంటెరు రామ్మూర్తి, ఎండీ రంజాన్ అలీ, మడికొండ సంపత్, రాఘవరెడ్డి వెంకటస్వామి, బుర్ర రాజముగిలి, నలేల అనిల్, రఘుపతి గౌడ్, శ్రీశైలం గౌడ్, వంటేరు శ్రావణి కుమార్, మంద నాగరాజు, బొమ్మగంటి చంద్రమౌళి, లక్కం శంకర్, బొచ్చు బాబు, గొట్టి రమేష్, జితేందర్, యాకుబూ పాషా, కిషోర్, రవి, సీను, రవి కుమార్ పాల్గొన్నారు.

## గణపురం నుంచి..



**వరంగల్ వాయిస్, గణపురం:** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారంనిర్వహించనున్న గ్రామ శాఖ అధ్యక్షుల సభకు గణపురం మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు బయలుదేరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షులతో నిండిన బస్సుకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేపాక రాజేందర్తో పాటు అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో హైదరాబాద్కు తరలివెళ్లారు.

## ఆత్మకూరు నుంచి...



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు:** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఆత్మకూరు మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లాయి. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరైన ఈ సమావేశానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఎస్సీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, ముద్దం కృష్ణ, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, ప్యాక్స్ డైరెక్టర్ రేవూరి జె. పాల్ రెడ్డి, బరుపట్ల కిరీటి, అయోధ్య యూత్ అధ్యక్షుడు తనువుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే సభకు కాంగ్రెస్ శ్రేణుల తరలింపు

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియం వేదికగా శుక్రవారం జరగనున్న 'సంవిధాన్ శంఖారావ సభ'కు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లాయి. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్న ఈ సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.



## కమలాపూర్ నుంచి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**వరంగల్ వాయిస్, కమలాపూర్:** హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్న 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సభకు కమలాపూర్ మండలం నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లాయి. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు బయలుదేరగా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, పుల్లూరి శ్రీనివాసరావు, బొల్లం రాజిరెడ్డి, పోడేటి భిక్షపతి, తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, కేతె రవి, విష్ణుదాసు వంశీధర్ రావు, గట్టు శ్రీధర్ గౌడ్ తదితరులు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గూడెపు మొగిలయ్య, బాలపురి కనకరత్నం, తాటిపాముల రాములు, పెరుమాండ్ల పరశురాములు, శనిగరపు రమేష్, మాట్ల రాజేష్, పల్లె సమ్మిరెడ్డి, చిలువేరు రవీందర్, కూచన నర్సింగ్గం, డాక్టర్ యుగంధర్, డాక్టర్ రాజు, వంటకాల రాజిరెడ్డి, బాష బోయిన రమేష్, ఐకేపీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు నియోజకవర్గం నుంచి..



**వరంగల్ వాయిస్, వరంగల్:** హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన గ్రామ అధ్యక్షుల సమ్మేళనానికి వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సభకు మూడు బస్సులు, 25 కార్లలో కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజ్ శిరీష శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, ధూపం సంపత్, బిల్లా శ్రీకాంత్, దామెర సర్వేశం, జన్ను రవి, కరాటే ప్రభాకర్, మాజీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోరంట రాజు, ఎల్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉమేందర్, ఎండీ ఆదాం, వెల్దండి లక్ష్మణ్, గజ్జెల లింగమూర్తి, అరెల్లి రవి, గొల్లెన రవి, కాశెట్టి వేణు, తోట బాలరాజు, పూల సంపత్, గుండేటి సతీష్, చిరంజీవి, కొమ్ముల రాజకుమార్, కూచన ఏకాంబరం, జన్ను వేణు, ప్రశాంత్, వరంగల్ తూర్పు యూత్ అధ్యక్షుడు ఎండి సలీం బృందంతో పాటు మరో 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సభకు భారీగా తరలిన మహిళా శ్రేణులు



**వరంగల్ వాయిస్, వరంగల్:** 'సామాజిక న్యాయ పరిరక్షణే లక్ష్యంగా జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్' నినాదంతో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా, శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బహిరంగ సభకు వరంగల్ నుంచి భారీగా కాంగ్రెస్ మహిళా శ్రేణులు తరలివెళ్లాయి. కొండా దంపతుల ఆదేశాల మేరకు గోపాల నవీన్ రాజ్ నేతృత్వంలో మహిళా కాంగ్రెస్ పార్టీ వరంగల్ నగర అధ్యక్షురాలు నారగోని స్వప్న–మురళీ గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి 100 వాహనాల్లో ఈ మహిళా శ్రేణులు హైదరాబాద్‌కు బయలుదేరాయి. ఈ సందర్భంగా నారగోని స్వప్న–మురళీ గౌడ్ మాట్లాడుతూ, గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం ఈ భారీ బహిరంగ సభను నిర్వహిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ ఓసీటీ క్యాంపు కార్యాలయం నుండి హైదరాబాద్‌కు తరలివెళ్లే భారీ కాన్వాయ్‌కి జెండా ఊపి ప్రారంభించారు.

## ఖర్గే సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**వరంగల్ వాయిస్, శాయంపేట:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే లక్ష్యంతో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు శాయంపేట మండలం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మండల, గ్రామ స్థాయి ముఖ్య నాయకులు ఈ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి పార్టీ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు దిశానిర్దేశం చేయనున్నారని బుచ్చిరెడ్డి తెలిపారు. సభకు తరలిన వారిలో చిదం రవి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, హింగే భాస్కర్, శానం కుమారస్వామి, లడే రాజ్ కుమార్, మిట్టపల్లి సతీష్, మారపల్లి వరదరాజు, మసికే కుమార్, మామిడిపల్లి సాంబయ్య, మాడిశెట్టి చిరంజీవి, సుధాకర్, వీరన్న ఉన్నారు.

## ఖర్గే సభకు భారీగా తరలింపు



**వరంగల్ వాయిస్, నడికూడ:** జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 'సామాజిక న్యాయ సమరభేరి' సభకు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ, దేశంలోనే తొలిసారిగా గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా ముఖాముఖి సమావేశం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఖర్గే ఇచ్చే సందేశాన్ని గ్రామ, బూత్ స్థాయిలోకి తీసుకెళ్లి, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామాల అధ్యక్షులు, బూత్ సభ్యులు, సీనియర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భూభారతి గడువు పొడిగించాలి

## ◆ అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్



**వరంగల్ వాయిస్, గణపురం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి పథకంలో భూముల పట్టాలు చేయించుకోవడానికి రైతులు దరఖాస్తు చేసుకుంటున్నారని, అయితే గడువు సరిపోవడం లేదని అంబేద్కర్ యువజన సంఘం, గణపురం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. భూభారతి పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి చాలా మంది రైతులు ఇంకా మిగిలి ఉన్నారని, వారికి అవకాశం కల్పించేందుకు గడువును జులై 10వరకు పొడిగించాలని పేద ప్రజలు, రైతుల తరఫున విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మామిడిశెట్టి రవీందర్, దూడపాక శ్రీనివాస్, మేడిపల్లి నవీన్, బండి శ్రీనివాస్, ఇంజపెల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్యారం సంగయ్య కన్నుమూత



**వరంగల్ వాయిస్, హైదరాబాద్:** వరంగల్ వ్యవసాయ మార్కెట్ సీనియర్ మాజీ సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి క్యారం సంగయ్య హైదరాబాద్‌లోని తన స్వగృహంలో శుక్రవారం పరమపదించారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు ఆయన అందించిన అమూల్యమైన సేవలను గుర్తు చేసుకుంటూ, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఛాంబర్ పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ సంతాపం ప్రకటించారు.

# శివాలయాన్ని దర్శించిన గౌడ సంఘం నాయకులు



**వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి:** మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు పిడిసిల్ల గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన శివాలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు నాగపూరి సదయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు దుర్గం రాజయ్య గౌడ్, మరియు మొగుళ్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్ మాట్లాడుతూ మొట్లపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఇలవేల్పు, ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా త్వరగా పూర్తి కావాలని ఆ శివుణ్ణి వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దుర్గం శ్రీకాంత్ గౌడ్, దుర్గం సదయ్య గౌడ్, దుర్గం అశోక్ గౌడ్, దుర్గం రాజు గౌడ్, దుర్గం శ్రీను గౌడ్, నాగపూరి రాములు గౌడ్, నాగపూరి శ్రీను గౌడ్, నాగపూరి రాజు గౌడ్, తాళ్లపల్లి సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాలు

## దామెర మండలంలో రెండు కేంద్రాలు



**వరంగల్ వాయిస్, దామెర:** దామెర మండలంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ప్రవేశాల కోసం ఊరుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పసరుకొండ పాఠశాలలను ఓపెన్ స్కూల్ కేంద్రాలుగా గుర్తించారు. మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ బడి మధ్యలో చదువు మానేసిన లేదా పై చదువులు కొనసాగించలేని విద్యార్థులు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా తమ చదువులను కొనసాగించవచ్చని తెలిపారు. దామెర మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో దాదాపు 150 నుంచి 200 మంది విద్యార్థులు పదో తరగతి పూర్తి చేయకుండా లేదా ఇంటర్మీడియట్ మధ్యలో మానేసినట్లు గుర్తించారు. అలాంటి విద్యార్థులు ఊరుగొండ లేదా పసరుకొండ పాఠశాలల్లో తమ పేర్లను నమోదు చేయించుకోవచ్చని, ప్రతి ఆదివారం, సెలవు దినాల్లో నిర్వహించే తరగతులకు హాజరై తమ చదువులను కొనసాగించుకోవచ్చని ఆయన సూచించారు. అడ్మిషన్ల కోసం ఎంఆర్‌సి (మండల వనరుల కేంద్రం)లో గానీ, ఊరుగొండ & పసరుకొండ పాఠశాలల్లో గానీ సంప్రదించాలని కోరారు.

# బూత్ స్థాయి అధికారులకు శిక్షణ




**వరంగల్ వాయిస్, దామెర:** శుక్రవారం బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, ఆత్మకూరు మండలం తహసీల్దార్ నాయిని జగన్ మోహన్ రెడ్డి, దామెర మండలం డిప్యూటీ తహసీల్దార్ యూసఫ్ ఖురేషి, ఎలక్షన్ డీటీ సూర్యనారాయణ, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ భద్రయ్య, మండల గిర్దావార్ సంపత్, జూనియర్ అసిస్టెంట్ మురళితో పాటు వివిధ గ్రామాల బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ విభాగంలో పి.లక్ష్మా రెడ్డికి డాక్టరేట్



**వరంగల్ వాయిస్, కేయూ:** కాకతీయ విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగ పరిశోధకుడు పి. లక్ష్మా రెడ్డికి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ పి. లక్ష్మా రెడ్డి "అడ్వర్టైజ్‌మెంట్స్– ఏ స్టైలిస్టిక్ స్టడీ" (Advertisements – A Stylistic Study) అనే అంశంపై ఇంగ్లీష్ విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య వి. శ్రీనివాస్ పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశారు. జగిత్యాల జిల్లా, ఎండపల్లి మండలం, ముంజంపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ పి. లక్ష్మా రెడ్డి ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ది హిందూ'లో స్పెషల్ కరస్పాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ పి. లక్ష్మా రెడ్డిని అభినందించారు.

# గణిత శాస్త్ర విభాగంలో బొల్లెద్ల హారికకు డాక్టరేట్



**వరంగల్ వాయిస్, కేయూ:** కాకతీయ విశ్వవిద్యాలయం గణిత శాస్త్ర విభాగ పరిశోధకురాలు బొల్లెద్ల హారికకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ బొల్లెద్ల హారిక "ఇన్వెస్టిగేషన్ ఆఫ్ స్టడీ స్టేట్ ప్రాబబిలిటీ వెక్టర్ ఆఫ్ పాజిటివ్ డెఫినిట్ రెగ్యులరైజ్ లీనియర్ సిస్టమ్స్ ఆఫ్ స్టోకాస్టిక్ మ్యాట్రిసెస్" (Investigation of Steady State Probability Vector of Positive Definite Regularized Linear Systems of Stochastic Matrices) అనే అంశంపై విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఎల్. పి. రాజ్ కుమార్ పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశారు. కొత్తగూడెం వాస్తవ్యులు అయిన డాక్టర్ బొల్లెద్ల హారిక ప్రస్తుతం, వరంగల్ (వెస్ట్)లోని TSWRDC కాలేజీలో గణిత విభాగ అధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ బొల్లెద్ల హారికను అభినందించారు.

# బాల్య వివాహాలు, ఓపెన్ స్కూల్స్‌పై అవగాహన సదస్సు




**వరంగల్ వాయిస్, ధర్మసాగర్:** ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం రెండు వేర్వేరు కార్యక్రమాలు జరిగాయి. ముందుగా, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ అధ్యక్షతన "బాల్య వివాహాలు నిరోధక చట్టం అవగాహన"పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా జడ్జి దేశ్ పాండే మాట్లాడుతూ, అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండకుండా వివాహం చేయడం బాల్య వివాహంగా పరిగణించబడుతుందని తెలిపారు. బాల్య వివాహాల వల్ల ఆ జంటలకు శారీరకంగా, మానసికంగా ఎన్నో సమస్యలు తలెత్తుతాయని, సమాజ అభివృద్ధికి బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం, మండల విద్యాధికారి డాక్టర్ రాథోడ్ అధ్యక్షతన ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ఉపాధ్యాయులకు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు తెలంగాణ ఓపెన్ స్కూల్స్ గురించి అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విభాగం ద్వారా నిర్వహిస్తున్న ఈ ఓపెన్ స్కూల్స్‌లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులు పూర్తి చేసుకోవచ్చని వివరించారు. అలాగే, "అండర్‌స్టాండింగ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఆల్ ఇన్ సొసైటీ" అనే కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చే ప్రక్రియలో భాగస్వాములు అయ్యేలా అనిల్, జేవియర్ విషయ నిపుణులుగా విద్యా కార్యశాలను నిర్వహించారు.

# డ్రంకెన్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలు

**వరంగల్ వాయిస్, శాయంపేట** : డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఒక వ్యక్తికి పరకాల సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించారు. శాయంపేట మండలం, హుస్సేన్‌పల్లి గ్రామానికి చెందిన కొలె మధుకర్ జూన్ 29న డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డారు. శాయంపేట కోర్టు కానిస్టేబుల్ కె. రతీష్ అతడిని శుక్రవారం పరకాల సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కొప్పుల శంకర్ ముందు హాజరుపరచగా, న్యాయమూర్తి ఈ తీర్పునిచ్చారు. అదేవిధంగా, డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన మరో నలుగురికి రూ. 3,100 జరిమానా విధించారు.

# ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతం ఉచిత విద్య అమలు చేయాలి



**వరంగల్ వాయిస్, గణపురం:** మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం వద్ద నిరసన చేపట్టారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ) ప్రకారం బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు 25శాతం ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో బాబా సాహెబ్ అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 12 (1) సి విద్యా హక్కు చట్టం ప్రకారం 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయసు గల పేద పిల్లలకు ఉచిత విద్య అందించాలని రాశారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని 2009 నుంచి అమలులోకి తెచ్చిందని, కాబట్టి ప్రతి ప్రైవేటు పాఠశాల బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు కట్ల శంకరయ్య, దూడపాక దుర్గయ్య, అంబేద్కర్ వాదులు ఇమ్మడి వెంకటేశ్వర్లు, దూడపాక శ్రీనివాస్, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ సైదుల్, గడ్డం సదయ్య, చిలువేరు దయాకర్, ఊరడి మురళి, రత్నం రామకృష్ణ, శనిగరపు ఆనందం, ఎండీ లాలు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, జూలై 04, 2025

# తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

**● జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**వరంగల్ వాయిస్, ములుగు:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉద్యమకారుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా సంక్షేమ భవన్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆయన వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి, భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సర్దార్ సింగ్, నరిగె రాజుకుమార్ (జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు), సాంబయ్య (జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షుడు), యార మల్లయ్య, గోవింద రాజుకుమార్ (కురుమ యువ చైతన్య అధ్యక్షుడు), నరిగె సంపత్ (ములుగు మండల అధ్యక్షుడు), రాసా కుమార్ (ములుగు జిల్లా కోశాధికారి), తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, బీసీ కార్యాలయ సిబ్బంది, బీసీ వెల్ఫేర్ శాఖ ఉద్యోగులు సరిత, మానస, రేణుక, సాడలు, కుమారస్వామి, ప్రతాప్, గోపాల్ చారి, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ:** భూమికోసం, భుక్తి కోసం, బానిస బతుకుల నుంచి విముక్తి కోసం పోరాడిన వీరుడు, తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాశిబుగ్గ తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాశిబుగ్గ జేఏసీ కన్వీనర్ డాక్టర్ కొణతం కృష్ణ మాట్లాడుతూ, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం, ఆయన అమరత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పునాదులు వేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అమరులైన కుటుంబాలకు, ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు హామీల ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సీపీఐఎంల్ న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి గంగుల దయాకర్, బీజేపీ నాయకులు ఆకెన వెంకటేశ్వర్లు, కోమాకుల నాగరాజు, కోటా సతీష్, పెరుమాళ్ల లక్ష్మణ్, టీఎన్ స్వామి, జనగాం రాజనర్సు, అమృత భిక్షపతి. వెంగళ సురేష్, మిరియాల రాము, తిరుకోవెల వేణు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య అమరత్వంతోనే సాయుధ పోరాటానికి నాంది



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అమరత్వంతోనే సాయుధ పోరాటానికి నాంది పలికారని వామపక్ష పార్టీల నాయకులు అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సీపీఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో నిజాం నిరంకుశత్వం, భూస్వామ్య విధానం, వెట్టిచాకిరి, దొరల గడీల పాలనకు వ్యతిరేకంగా, నిజాం పాలన అంతం కోసం దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో దొడ్డి కొమురయ్య ముందుండి పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలో నిజాం మూకల కాల్పుల్లో మరణించి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడిగా, సాయుధ పోరాటానికి ఒక దిక్సూచిలాగా, మండే అగ్నికణంగా, ఒక వేగుచుక్కలాగా నిలిచిన చరిత్ర దొడ్డి కొమురయ్యదని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, బత్తిని సదానందం, కొట్టెపాక రవి, మునగాల బిక్షపతి, ఎదునూరి వెంకటరాజం, శనిగరపు రాజకుమార్, మాలోతు శంకర్ నాయక్, గుంటి రాజేందర్, వేల్పుల సారంగపాణి, గోకల రాజయ్య, మనోహర్, సీపీఎం జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య, బొట్ల చక్రపాణి, గొడుగు వెంకట్, ఆర్ఎస్పీ నాయకులు శివాజీ, న్యూ డెమోక్రసీ నాయకులు బాలరాజ్, నున్నా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన బిడ్డ దొడ్డి కొమురయ్య

**దాస్యం వినయ్ భాస్కర్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినికాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన బహుజన బిడ్డ దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. తెలంగాణ ప్రజలను చైతన్యపరిచి, "బాంచెన్ దొరా నీ కాళ్లు మొక్కుతా" అన్న బడుగు జీవుల చేత ఆయుధాలు పట్టించిన వీరుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ్, నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, తండమల్ల వేణు, మేకల బాబు రావు, డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, కోటేశ్వర్ రావు, నాయకులు దూలం వెంకన్న, దేవుళ్లపెల్లి జానకిరాములు, మర్యాల కృష్ణ, శంకర్, విజయ్ కుమార్, మహేందర్, రామ్మూర్తి, దేవమ్మ, వినీల్ రావు, బచ్చు అనిల్ కుమార్, విద్యార్థి నాయకులు శరత్ చంద్ర, రాకేష్ యాదవ్, రాజ్ గోపాల్, వీరాస్వామి, శ్రీకాంత్ చారి, ఆర్ కే నరేంద్ర, వినోద్, స్నేహిత్, పబ్బతి రాకేష్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలి



**వరంగల్ వాయిస్, జనగామ:** తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్యవర్ధంతి సందర్భంగా శుక్రవారం జనగామ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కంచె రాములు, పట్టణ అధ్యక్షులు బల్దే మల్లేశం, పట్టణ కార్యదర్శి జూకంటి శ్రీశైలం, కోశాధికారి ఎంద్రు వైకుంఠం, యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు కానుగంటి ముత్తయ్య, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, రజక సంఘం జిల్లా సెక్రటరీ పదునూరి మాదార్, కల్లుగీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బల్దే వెంకట మల్లయ్య, కోపా అధ్యక్షులు కర్రె కృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాల సాధనకు పోరాడాలి



**వరంగల్ వాయిస్, వరంగల్:** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించేందుకు సమైక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు వలబోజు వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకట్రాములు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వలబోజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు పరికిరాల రమేష్, మండల కార్యదర్శి మేడిది అశోక్, సీపీఐ మండల కార్యదర్శి బుస్స రవీందర్, జన్ను రవి, చంద్రశేఖర్, పొనుగోటి రమణాచారి, ఎస్. కె. రషీద్, బచ్చల స్వప్న పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య వారసత్వాన్ని కొనసాగిద్దాం



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్:** మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుడైన కామ్రేడ్ దొడ్డి కొమురయ్య వారసత్వాన్ని కొనసాగించాలని ఐఎఫ్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఖిలా వరంగల్ మధ్య కోటలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ, నాటి హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో అనేక మంది కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు అమరులయ్యారని గుర్తు చేశారు. విసునూరు దొరలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కామ్రేడ్ దొడ్డి కొమురయ్య తొలి అమరవీరునిగా నిలిచారని, ఆయన అమరత్వమే నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలకు మార్గం చూపిందని అన్నారు. న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ మాట్లాడుతూ, గత 75 సంవత్సరాలుగా ప్రజల బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని నాటి నెహ్రూ నుండి నేటి మోడీ ప్రభుత్వం వరకు ఏలిన నాయకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, నగర అధ్యక్షులు ఎర్ర జయబాబు, గద్దల ప్రభాకర్, బండి కుమార్, మంది నారాయణ రాజు, ఎండి ఖాన్, సుద్దాల వీరన్న, ఏలియా, ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 32వ డివిజన్ లో 'ఫ్రైడే డ్రై డే'



**వరంగల్ వాయిస్, కరీమాబాద్:** నగరంలోని 32వ డివిజన్‌లో, కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో అర్బన్ మలేరియా విభాగం చేపట్టిన 100 రోజుల "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీరన్న కుంట, భగత్ నగర్, ఎస్సార్ తోట ఏరియాల్లో నీరు నిల్వ ఉన్న కుంటలలో ఆయిల్ బాల్స్ వేశారు. ప్రజలు తమ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు, 100 రోజుల కార్యక్రమానికి సంబంధించిన స్టిక్కర్లను అంటించారు. కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలు తమ చుట్టుపక్కల పరిసరాలను, ఇళ్లలోని కుండలు, కూలర్లు వంటి వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మలేరియా హెల్త్ అసిస్టెంట్ భోగి సంపత్, ఫీల్డ్ వర్కర్లు శనిగరపు శ్యామ్, మైదం ఆరోగ్యం, మెడకట్ల శివకుమార్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన ట్రాక్టర్‌కు కార్పొరేటర్ రవి నాయక్ పూజలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో డివిజన్‌కు చెత్త తొలగింపు కోసం కొత్త ట్రాక్టర్ కావాలని స్థానిక కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ మున్సిపల్ కమిషనర్, నగర మేయర్, అధికారులను పలుమార్లు కోరారు. వారి విజ్ఞప్తి మేరకు శుక్రవారం డివిజన్‌కు నూతన ట్రాక్టర్‌ను కేటాయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవి నాయక్, మున్సిపల్ సిబ్బంది కలిసి కొత్త ట్రాక్టర్‌కు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ కమిషనర్‌కు, నగర మేయర్‌కు, ఇతర అధికారులకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి పాఠశాలలో హెల్త్ క్యాంప్




**వరంగల్ వాయిస్, నడికూడ:** నడికూడ మండలం, చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అపర్ణ విద్యార్థులకు వర్షాకాలంలో వచ్చే జ్వరము, జలుబు, విరేచనాలు, కడుపు నొప్పి వంటి వ్యాధుల గురించి, వాటి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ విద్యార్థులను కోరారు. అనంతరం, విద్యార్థులందరినీ పరీక్షించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు కంచరాజు కుమార్, మేకల సత్యపాల్, ఏఎన్ఎం రేణుక, హెల్త్ అసిస్టెంట్ వేణుగోపాల్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# కలకోట్ల సుమన్ అక్రమ అరెస్ట్

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగుల 'చలో సెక్రటేరియట్' పిలుపు నేపథ్యంలో, ఆ కార్యక్రమానికి వెళ్లకుండా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్ను హనుమకొండ పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కలకోట్ల సుమన్ మాట్లాడుతూ నిరుద్యోగుల తరపున పోరాడుతున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, ఇలాంటి అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఆయన హెచ్చరించారు.

# అన్ని పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలి

## టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. శుక్రవారం తిమ్మాపూర్‌లోని గౌట్ ఏడెడ్ నూతన విద్యా నిలయంలో టీఎస్ యూటీఎఫ్ వరంగల్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు పోశాల కుమార్ స్వామి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోశాల కుమారస్వామిని ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు చావ రవి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగిందని, దీనికి గల కారణం ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలన్నా, విద్యార్థుల నమోదు పెరగాలన్నా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని స్వయంగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో కేవలం 210 పాఠశాలల్లో మాత్రమే పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడం బాధాకరమన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను ఈ నెలాఖరు వరకు బడిబాటలో పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు, ఆడిట్ కమిటీ సభ్యులు దుప్పటి కిరణ్ కుమార్, వరంగల్ ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కర్ణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 9న మహాధర్నాను జయప్రదం చేయండి

## రామ రాజేష్ ఖన్నా పిలుపు



**వరంగల్ వాయిస్, వరంగల్:** జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ఎం) కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో జూలై 9న నిర్వహించనున్న ఎన్ హెచ్ఎం ఉద్యోగుల మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎన్ హెచ్ఎం ఉద్యోగులంతా ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో జరిగే మహాధర్నా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ 78 క్యాడర్ల ఉద్యోగులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని రామ రాజేష్ ఖన్నా కోరారు.

# మల్హర్ అభివృద్ధి శ్రీధర్ బాబుతోనే సాధ్యం



**వరంగల్ వాయిస్, మల్హర్:** మల్హర్ మండల అభివృద్ధి కేవలం మంత్రి శ్రీధర్ బాబుతోనే సాధ్యమవుతుందని మండల ఎస్సీ కాంగ్రెస్ అధ్యక్షుడు మంత్రి రాజ సమ్మయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శాత్రాజ్‌పల్లి నుండి భూపాలపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని అటవీ శాఖకు రూ.4.70 కోట్ల నిధులు కేటాయించారని, వేరే చోట ప్రభుత్వ భూమి కేటాయించడంతో అటవీ అనుమతులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. దండు రమేష్ నిరుపేద కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు చదివి గత 15 సంవత్సరాలుగా తాడిచెర్ల భూ నిర్వాసితుల పక్షాన అలుపెరుగని పోరాటం చేస్తున్నారని, అటువంటి నాయకునిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

# ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**వరంగల్ వాయిస్, నక్కలగుట్ట:** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ (ఎన్పీడీసీఎల్) కార్పొరేట్ కార్యాలయం, విద్యుత్ భవన్‌లో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, డైరెక్టర్లు వి. మోహన్ రావు, టి. మధుసూదన్, వి. తిరుపతి రెడ్డి కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉద్యోగులందరూ పూలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి. మోహన్ రావు (ప్రాజెక్ట్స్), టి. మధుసూదన్ (ఆపరేషన్స్), వి. తిరుపతి రెడ్డి (ఫైనాన్స్), సీఈలు టి. సదర్ లాల్, బి. అశోక్ కుమార్, కె. తిరుమల్ రావు, రాజు చౌహాన్, రవీంద్రనాథ్, అశోక్, వెంకట రమణ, ఆర్. చరణ్ దాస్, కె. మాధవ రావు, జాయింట్ సెక్రటరీ కె. రమేష్, కంపెనీ సెక్రటరీ కె. వెంకటేశం, ఇంజనీర్లు, అకౌంట్స్, పి అండ్ జి, ఆర్టిజన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెకు వామపక్షాల మద్దతు




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ఈ నెల 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు నిర్వహించ తలపెట్టిన సమ్మెకు వామపక్ష పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ, సీపీఎం, న్యూడెమొక్రసీ, ఆర్ఎస్పీ పార్టీల జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చిందని, ఎనిమిది గంటల పని విధానాన్ని ఎత్తివేసి, కార్మికుల సమ్మె హక్కును కాలరాసే విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు కలిసి రావాలని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాలుగా కేంద్రంలో పాలక వర్గాలు కార్మిక హక్కులపై ఏదో ఒక స్థాయిలో దాడి చేస్తూనే ఉన్నాయని అన్నారు. 9న కార్మికవర్గం మరో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధమైందని, ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీపీఎం జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, ఎం. చుక్కయ్య, గౌడుగు వెంకట్, న్యూడెమొక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు, నున్నా అప్పారావు, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి కౌడగాని శివాజీ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, మునగాల బిక్షపతి, కొట్టెపాక రవి, బత్తిని సదానందం, ఏదునూరి వెంకట్రాజం, మాలోతు శంకర్ నాయక్, బొట్టు బిక్షపతి, గోకల రాజయ్య, మహేందర్, పసునూరి సునీల్ పాల్గొన్నారు.



# గ్రామీణ నేపథ్యంలో సాగే.. ఉప్పు కప్పురంబు




ఒకవైపు సినిమాలు చేస్తునే మరోవైపు ఓటీటీలకు ఒకే చెబుతుంది నటి కీర్తి సురేష్. ఇప్పటికే అక్క అనే వెబ్ సిరీస్ చేస్తున్న ఈ అమ్మడు మరోవైపు ఉప్పు కప్పురంబు అంటూ ఒక ఓటీటీ సినిమా చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ చిత్రం నేరుగా ఈరోజు ప్రేక్షకుల ముందుకు రాగా ఈ చిత్రానికి ఐవీ శశి దర్శకత్వం వహించాడు. నటుడు సుహాస్ కీలక పాత్రలో నటించాడు. సినిమా కథ మొత్తం చిట్టి జయపురం అనే ఊరి చుట్టూ తిరుగుతుంది. తన తండ్రి మరణంతో చిట్టి జయపురం ఊరి పెద్దగా బాధ్యతలు తీసుకుంటుంది అపూర్వ (కీర్తి సురేశ్). అయితే అపూర్వకి ఇది సంతోషం ఇచ్చేలోపే ఊరికి విచిత్రమైన సమస్య వస్తుంది. ఊరిలో శ్మశానం కొరత ఎదురవుతుంది. ఆ ఊరిలో మొదటగా చనిపోయిన నలుగురికి మాత్రమే శ్మశానంలో చోటు ఉంటుంది. దీంతో ఈ విషయాన్ని ఊరి పెద్ద అయిన అపూర్వ ముందుకు తీసుకువెళతాడు కాటికాపరి చిన్న (సుహస్). ఈ విషయం తెలిసిన అపూర్వ ఊరి కోసం ఏం చేసింది. అపూర్వకి కాటికాపరి చిన్న ఎలా సహాయపడ్డాడు. శ్మశానం సమస్య ల్లో ఎలాంటి చిచ్చు పెట్టిందనేది ఈ సినిమా కథ. యువ దర్శకులు ఈ మధ్య కొత్త కొత్త కథలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలాంటి మరో కొత్త కథనే ఈ చిత్రం. చనిపోయిన తర్వాత శ్మశానం కొరత అనే సామాజిక సమస్యను వినోదంతో మేళవించి తెరకెక్కించే ప్రయత్నంలో దర్శకుడు ఐవీ శశి కొంతవరకు సఫలమయ్యారు. కీర్తి విషయానికి వస్తే.. ఇప్పటివరకు గ్లామర్, డీ–గ్లామర్ పాత్రలతో ఆకట్టుకున్న ఈ భామ చాలా రోజుల తర్వాత ప్రత్యేకమైన పాత్రలో నటించింది. అపూర్వ అనే గ్రామ పెద్దగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆమెకు శ్మశానం సమస్య ఎదురవ్వడం. ఈ సమస్యను తాత్కాలికంగా పరిష్కరించా మని అనుకునేలోపు నలుగురు చనిపోవడంతో అది మరింత తీవ్రమవ్వడం ఆసక్తికరంగా సాగుతుంది. అలాగే ఈ సినిమాలో దర్శకుడు శ్మశానం చుట్టూ ఉన్న సమస్యలు, వాటి పరిష్కారాలను చూపించారు. కీర్తి సురేష్ గ్రామ పెద్దగా బాగా నటించినప్పటికీ, ఆమె పాత్రలో కొన్ని తికమక పెట్టే సన్నివేశాలున్నాయి. అయితే కీర్తి నటన మాత్రం చాలా బాగుంది. సుహాస్ పాత్ర చాలా స్థిరంగా, ఎక్కడా తడబాటు లేకుండా ఉంటుంది. సినిమా మొత్తం ఎక్కువగా సుహాస్, కీర్తిల మధ్యే సాగుతుంది. కథలో అక్కడక్కడా చిన్న లోటుపాట్లు ఉన్నప్పటికీ, ఈ సినిమా ప్రేక్షకులను ఆలోచింపజేస్తుంది.

# అనుష్క ఘాటీ మూవీ విడుదలకు సమస్యలు

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ఘాటీ' విడుదల మరోసారి వాయిదా పడే సూచనలు మళ్లీ కనిపిస్తున్నాయి. గతంలో 'వేదం' వంటి విజయవంతమైన చిత్రాన్ని అందించిన క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. యూవీ క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్ రెడ్డి, సాయిబాబా నిర్మిస్తున్న ఈ చిత్రం నుండి విడుదలైన గ్లింప్స్ ఇప్పటికే ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని మొదట ఏప్రిల్ 18న విడుదల చేయడానికి సన్నాహాలు చేశారు. కానీ షూటింగ్ ఆలస్యం కావడంతో విడుదల వాయిదా పడిరది. ఆ తర్వాత, మేకర్స్ అధికారికంగా జులై 11న సినిమాను విడుదల చేస్తామని ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే షూటింగ్ కూడా పూర్తి చేశారు. అయితే, తాజా సమాచారం ప్రకారం, సినిమాకు సంబంధించిన సీజీ (కంప్యూటర్ గ్రాఫిక్స్) పనులు ఇంకా పెండిరగ్‌లో ఉన్నాయని, విడుదల తేదీ లోపు అవి పూర్తయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. దీంతో, 'ఘాటీ' విడుదల మరోసారి వాయిదా పడే అవకాశం ఉందని.. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుందని యూనిట్ వర్గాలు వెల్లడిరచాయి.

# తమ్ముడి బలహీనతలు



## కథాకథనంలో కానరాని సీక్వెన్స్

సుదీర్ఘ కెరీర్ ఉన్నా సరైన విజయం కోసం ఎదురు చూస్తున్న కథానాయకుల్లో నితిన్ ఒకరు. ఆయన నటించిన తాజా చిత్రమే 'తమ్ముడు'. 'వకీల్ సాబ్' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తుండటం, దిల్ రాజు నిర్మాత కావడం, లయ కీలక పాత్ర పోషించడంతో ఈ సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి.కథలోకి వెలితే.. జై (నితిన్) విలువిద్యలో దేశం తరఫున ఆడి ఎన్నో పతకాలు సాధిస్తాడు. మరొక పెద్ద లక్ష్యంపై గురి పెట్టినా, ఏకాగ్రత కుదరదు. మనసుని ఏవో జ్ఞాపకాలు వెంటాడుతూ ఉంటాయి. అక్క స్నేహలత (లయ) తో ముడిపడిన జ్ఞాపకాలే అవి అని కొన్నాళ్ల తర్వాత తెలుస్తుంది. జై చిన్నప్పుడు జరిగిన కొన్ని సంఘటనలతో కుటుంబానికి దూరమవుతుంది స్నేహలత. ఇంకెప్పుడూ పుట్టింటి గడప తొక్కనని శపథం చేసి వెళ్లిపోతుంది. ఆ మాట ప్రకారమే తండ్రి చనిపోయినా, ఇంటి వైపు తిరిగి చూడదు. అక్క విషయంలో చేసిన ఓ చిన్న తప్పు జైని వెంటాడుతూ ఉంటుంది. ఆ తప్పు గురించి చెప్పి, మళ్లీ అక్కకు దగ్గరవ్వాలని తన స్నేహితురాలు చిత్ర (వర్ష బొల్లమ్మ)తో కలిసి బయల్దేరతాడు. మరి జై తన అక్క ఝాన్సీని కలుసుకున్నాడా? అజర్వాల్ ముఠా నుంచి ఝాన్సీని, ఆమె కుటుంబం ఎలా బయట పడిరది అనేది చిత్రకథ. అక్కా తమ్ముడి కథతో ముడిపడిన ఓ యాక్షన్ అడ్వెంచర్ సినిమా ఇది. అయితే ఆ బంధం చుట్టూ అల్లుకున్న భావోద్వేగాలు.. అడవిలో హీరో చేసే సాహసాలు రెండూ మెప్పించలేదు. హీరో అడవి బాట పట్టేవరకూ సినిమా ట్రాక్‌లోనే వెళ్తుంది. ఆ తర్వాత నుంచే గాడి తప్పింది. అడవిలో పాత్రలు చేసే ఆర్తనాదాలు తప్ప, మరే ఇతర భావోద్వేగం ప్రేక్షకుడి హృదయాన్ని తాకవు. హీరోయిన్ సప్తమి గౌడ చుట్టూ మలిచిన సన్నివేశాలు కథా గమనాన్ని దెబ్బతీశాయి. కథానాయకుడి పాత్రని మరింత బలహీనంగా మార్చేశాయి.

# 24 గంటల్లో 48 మిలియన్ల వ్యూస్

## హరిహర వీరమల్లు ట్రైలర్ అదుర్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ మూవీ జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ మూవీ ట్రైలర్ విడుదల కాగా, ప్రేక్షకుల నుంచి అపూర్వ స్పందన లభించింది. కేవలం 24 గంటల్లోనే తెలుగు ట్రైలర్‌కు 48 మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. ఇది ఆల్‌టైమ్ రికార్డుగా నిలిచింది. అంతేకాదు, అన్ని భాషల్లో కలిపి ట్రైలర్‌కు 61.7 మిలియన్ల వ్యూస్ వచ్చాయని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.






# ముంపు నుంచి కాపాడండి..

- నాలాలు, డ్రైనేజీల కబ్జాలపై చర్యలు తీసుకోండి
- పునరుద్ధరణ పనులు త్వరగా చేపట్టండి..
- భద్రకాళి చెరువు విస్తీర్ణం తగ్గింపుతో పొంచి ఉన్న ప్రమాదం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కు వినతి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహానగరంలో ముంపు ప్రాంతాలు ఏటేటా పెరుగుతున్నాయని, నాలాల కబ్జా, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారడంతో చినుకుపడితే నగరవాసులు జంకుతున్నారని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో చిన్నపాటి వర్షానికే జనావాసాలు, కాలనీలు నీట మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖిలావరంగల్‌లోని అగర్తల చెరువు కాలువ ద్వారా శివనగర్‌పై ప్రాంతం నుంచి వర్షపు నీరు శివనగర్, పెరిక వాడ, ఎస్.ఆర్.ఆర్ తోట, అండర్ బ్రిడ్జి వంటి ప్రాంతాలను ముంచెత్తుతోందన్నారు. సైడ్ డ్రైన్స్ లేకపోవడంతో సమస్య ఏటేటా తీవ్రమవుతోందని వాపోయారు. ఇప్పటివరకు అగర్తల చెరువు నుంచి చేపట్టిన డ్రైనేజీ కాల్వ పనులు ఇంకా పూర్తి కాలేదని, గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని కోరారు.

### తగ్గిన భద్రకాళి చెరువు విస్తీర్ణం..

భద్రకాళి ఆలయ ఆధునీకరణ పేరుతో చేపట్టిన ఐలాండ్, మాడ వీధుల పేరుతో చెరువు వైశాల్యాన్ని భారీగా తగ్గించారని, దీంతో ఇటు బొందివాగు నీరు చెరువులోకి వెళ్లే పరిస్థితి లేదని గంట రవికుమార్ పేర్కొన్నారు. భద్రకాళి చెరువుపూడిక తీత పనులు పూర్తి కాకపోవడంతో వర్షాకాలంలో సంతోషిమాత గుడి పరిసరాలు, హంటర్ రోడ్ తదితర ప్రాంతాలు మరింత నీట మునిగే ప్రమాదముందన్నారు. అలాగే, ఇదే ప్రాంతంలో ఉత్తర, దక్షిణ భారతాన్ని కలిపే వరంగల్–కాజీపేట రైల్వే ట్రాక్ కూడా ముంపుకు గురికావడం ఖాయమన్నారు.

### బొందివాగుపై దృష్టి సారించాలి..

ఎగువ నుంచి వరంగల్ మహా నగరంలోకి ప్రవేశించే బొందివాగు సమస్యను పరిష్కరించడంలో ఏళ్ల నుంచి తాత్సారం జరుగుతోందని పాలకుల తీరును గంట రవికుమార్ దుయ్యబట్టారు. మామునూరు నుంచి భద్రకాళి చెరువు వరకు చాలాచోట్ల వాగు కబ్జాకు గురైందని, గతంలో విస్తరణ పనులు చేపట్టినా ఇంకా పూర్తికాక పోవడం అధికారులు చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోందని ఎద్దేవా చేశారు. అలాగే, వరంగల్ దేశాయిపేటలోని చిన్న వడ్డేపల్లి చెరువు వరద నీరు ఆటోనగర్, డాక్టర్స్ కాలనీ మీదుగా కోట చెరువుకు వెళ్లే నాలా పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని, ఫలితంగా ముంపు ప్రాంతాలు మరింత ముంపునకు గురువుతున్నాయని స్పష్టం చేశారు. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి నాలా కబ్జా చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు ఆడేపు స్వప్న, గందె కల్పన, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, కోశాధికారి కూచన క్రాంతి కుమార్, అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, పెద్ది నవీన్, నాయకులు గందె నవీన్, ఆడెపు సదానందం, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళకృష్ణ, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, పెద్ది నవీన్, బీజేపీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నాయకులు అంకాల జనార్ధన్, కందుకూరి శ్రీనివాస్, జెట్లింగ్ శివప్రసాద్,కొత్తపెల్లి రాజేష్, సుంకరి రాజు, మహిళా మోర్చా నాయకురాలు కూరతోట రాజేశ్వరి, నిహారిక తదితరులు పాల్గొన్నారు.




# ‘బంధన్’కు నోటీసులు



- ఆస్పత్రి రిజిస్ట్రేషన్‌ను ఎందుకు రద్దు చేయకూడదంటూ ప్రశ్న
- మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ఆదేశాలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండలోని బంధన్ ఆస్పత్రికి డీఎంహెచ్‌వో షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సదరు ప్రైవేటు ఆస్పత్రి రిజిస్ట్రేషన్‌ను ఎందుకు రద్దు చేయకూడదో మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌ను కోరారు. షోకాజ్ నోటీసు వివరాల ప్రకారం.. వరంగల్‌వాసి ఎల్.కృష్ణకు బంధన్ ఆస్పత్రిలో వైద్యులు డాక్టర్ నలిన్ కృష్ణ గతేడాది ఫిబ్రవరి 12న అపెండిక్స్ ఆపరేషన్ చేశారు. సదరు ప్రైవేటు ఆస్పత్రిలో తనకు సర్జరీ చేయడంలో వైద్యుడు విఫలమయ్యారని, ఆస్పత్రిలో తనకు ట్రీట్‌మెంట్ సరిగా జరగలేదని, పోస్ట్ ఆఫ్ కేర్‌లో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందంటూ బాధితుడు ఎల్.కృష్ణ వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. తాను ప్రాణాపాయ స్థితికి వెళ్లగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ మెడికవర్ ఆస్పత్రికి వెళ్లినట్టు చెప్పారు. అక్కడ తనకు మరో సర్జరీ జరిగిందని, సుమారు 20 రోజుల పాటు వైద్యులు ట్రీట్‌మెంట్ చేశారని, రూ.14 లక్షలు అక్కడ తనకు ఖర్చయ్యాయని వెల్లడించారు.
సదరు బాధితుడి ఫిర్యాదు ఆధారంగా హనుమకొండ డీఎంహెచ్‌వో ఆఫీసు సిబ్బంది ‘బంధన్’తో పాటు ‘మెడికవర్’ ఆస్పత్రుల నుంచి కేస్‌షీట్లను సేకరించింది. ఎక్స్‌పర్ట్స్ సలహా మేరకు వాటిని ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు పంపించారు. ‘ఎంజీఎం’ డాక్టర్లు రిపోర్టుల ఆధారంగా నివేదికను సమర్పించారు. డాక్టర్ ఎన్.నలిన్ కృష్ణ, డాక్టర్ ప్రణీత్ రాజ్‌లు సదరు ఆస్పత్రికి కన్సల్టెంట్ డాక్టర్లు కానప్పటికీ వారి చేత శస్త్రచికిత్స చేయించడం ఆస్పత్రి అసమర్థతతను స్పష్టం చేస్తోందని పేర్కొన్నారు. వైద్యుల అసమర్థత, నిర్లక్ష్యంతో కృష్ణ ఆరోగ్య పరిస్థితి విషమంగా మారిందని నిర్ధారించారు. ఈ సందర్భంలో సదరు ఆస్పత్రి నియమనిబంధనల ప్రకారం ఎందుకు సస్పెండ్ లేదా క్యాన్సిల్ చేయకూడదో.. మూడు రోజులలో వివరణ ఇవ్వాలని ఆస్పత్రి యాజమన్యానికి డీఎంహెచ్‌వో నోటీసులు అందించింది.

# గోదావరిలో పెరుగుతున్న నీటి ప్రవాహం

- ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**వరంగల్ వాయిస్, ములుగు :** గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరుగుతున్నందున ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు. శుక్రవారం ఆయన ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం కరకట్టను, మంగపేటలోని పొడుమూరు కరకట్టను, అలాగే వరద తీరాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వరద కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, అవసరమైతే నివాస గ్రామాలను సకాలంలో ఖాళీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి నదిలో నీటి మట్టాన్ని నిరంతరం పై అధికారులకు నివేదించాలని సాగునీటి శాఖ, ఎంపీడీఓ, తహసీల్దార్, సిబ్బందికి ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో తగినంత ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. గోదావరి నదిలో నీటి మట్టం పెరుగుదలపై 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, వరద సమయంలో సకాలంలో చర్యలు తీసుకోవడానికి కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ జగదీశ్వర్, తహసీల్దార్ జగదీష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# పోటెత్తిన భక్తులు

- తొమ్మిదో రోజుకు చేరిన శాకంబరి
- దీప్తా క్రమంలో అమ్మవారి దర్శనం

నగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంబరీ నవరాత్ర మహోత్సవాలు శుక్రవారం తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. ఇచ్ఛాశక్తిని కాళ క్రమాన్ని అనుసరించి ‘దీప్తా’ గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని ‘కులసుందరీ’ గాను అంకరించి పూజారాధనలు నిర్వహించారు. శుక్రవారం కావడంతో అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు దేవాలయానికి పోటెత్తారు. క్యూలైన్లు అన్నీ భక్తులతో నిండుకున్నాయి. దర్శనమునకు వచ్చిన భక్తులకు క్యూలైన్ల ఏర్పాట్లు, మంచినీటి వసతి, ఉచిత ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, బింగి సతీష్, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, నార్ల సుగుణ, గాండ్ల స్రవంతి, అనంతుల శ్రీనివాస్, ఈఓ శేషుభారతి, భద్రకాళి శేషు పర్యవేక్షించారు. - **వరంగల్ వాయిస్, వరంగల్**

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com